NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

నిజామాబాద్ గురువారం 30 ఏప్రిల్ 2026 సంపుటి : 16 సంచిక : 87 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ఇంధన కష్టాలు..

## బంకుల చుట్టూ వాహనదారుల చక్కర్లు

## దర్శనమిస్తున్న నో స్టాక్ బోర్డులు

## పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందులు

మోర్తాడ్/కామారెడ్డి

ఉమ్మడి జిల్లాలో కొన్ని రోజులుగా ఇంధన కొరత వాహనదారులను ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా రెండు మూడు రోజులుగా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.దీంతో వినియోగదారులు ఇంధన కొరత లేని బంకుల్లో బారులు తీరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి కృత్రిమ ఆయిల్ సంక్షోభం ఏర్పడింది. నెల రోజుల క్రితం ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావంతో రాష్ట్రంలోని చాలా చోట్ల ఇంధన కొరత ఉండేది. ఆయిల్ కొరత ఏర్పడి రోజుల వ్యవధిలో సద్దుమణిగింది. ఇప్పుడు కేంద్రం పెట్రో ధరలను పెంచుతున్నదనే ప్రచారం జరగడంతో మళ్లీ ఇంధన కొరత ఏర్పడింది. దీంతో ఉమ్మడి జిల్లాలోని పలు పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు ఉంచడంతో వాహనదారులు క్యూలు కట్టి ఫుల్లుగా పోయించుకుంటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు పెట్రోల్ బంకుల వద్ద మంగళవారం నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడం గమనార్హం. కొందరు బాటిళ్లు, క్యాన్లలో పెట్రోల్‌ను తీసుకెళు తున్నారు.జులవతీస్త్రఎ ఁ ఖ్అశ్రీఉ్అవం

వ్యవసాయ పనులపై 'డీజిల్ కొరత' ప్రభావం

యాసంగి సీజన్ ముగియడంతో వ్యవసాయ పనులు ఎక్కువగా ఉన్న ఈ తరుణంలో డీజిల్ కొరత ఏర్పడడం ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా వరి కోతకు రావడంతో కోత యంత్రాలకు గిరాకీ ఎక్కువగా ఉన్నది. దీంతో డీజిల్ కొరత కారణంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. డీజిల్ కొరత కారణంగా వరికోత యంత్రాల యజమానులు ధరలు కూడా పెంచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మరోవైపు వానాకాలం పంటలకు దుక్కిదున్నే పనులు, సేంద్రియ ఎరువులు, చెరువుల మట్టి తరలింపు తదితర పనుల్లో ట్రాక్టర్లు బిజీబిజీగా ఉంటున్నాయి. ఈనేపథ్యంలో డీజిల్ కొరత వల్ల చాలా వరకు పనుల్లో ఆటంకం కలుగుతున్నది. కమ్మర్‌పల్లిలో రెండురోజుల పాటు డీజిల్ అందుబాటులో లేకపోవడంతో ప్యాసెంజర్ ఆటోలు నడిపేవారు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డీజిల్ రాగానే పెట్రోల్ బంక్ యజమానులు వాట్సాప్ గ్రూపుల్లో డీజిల్ వచ్చిందని మెస్సేజ్‌లు చేయడంతో వాహన దారులు బారులు తీరారు.

# జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో అగ్రస్థానంలో చిన్న మల్లారెడ్డి స్కూల్

## 555 మార్కులతో మెరిసిన వైష్ణవి



**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఈ పాఠశాలలో చదువుతున్న భవానీపేట్ గ్రామానికి చెందిన వైష్ణవి 600 మార్కులకు 555 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టాప్ ర్యాంక్ సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. సాధారణ కార్మిక కుటుంబానికి చెందిన వైష్ణవి తన పట్టుదల, కృషి, క్రమశిక్షణతో ఈ ఘనత సాధించడం విశేషం. ఆమె తండ్రి సంతోష్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి సావిత్రి బీడీలు చుట్టుతూ పిల్లల చదువుకు తోడ్పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై దృష్టి పెట్టి కష్టపడి చదివిన వైష్ణవి విజయాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ ఎల్లయ్య గారు పాఠశాలను సందర్శించి వైష్ణవిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభలో ఎక్కడా తగ్గరని వైష్ణవి నిరూపించిందని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థి పట్టుదల కలిసివస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా అద్భుత ఫలితాలు సాధించగలవని పేర్కొన్నారు.

వైష్ణవి మాట్లాడుతూ తన జీవిత లక్ష్యం ప్రభుత్వ టీచర్‌గా మారి పేద పిల్లలకు మంచి విద్య అందించడం అని తెలిపింది. ఆమె సంకల్పం పట్ల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు.ఈ విజయంతో చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.







# బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారిణి డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి కి ఘన వీడ్కోలు

జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 29. (ప్రజాజ్యోతి)** బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారిణి డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి కి మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, డాక్టర్ కిరణ్మయి జిల్లాలో పనిచేసిన కాలంలో నిబద్ధత, అంకితభావంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఆమె తీసుకున్న చొరవ జిల్లా అభివృద్ధికి దోహదపడిందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని సత్వర పరిష్కారానికి కృషి చేయడం, పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేయడం ఆమె ప్రత్యేకత అని కలెక్టర్ పేర్కొన్నారు. యువ అధికారులకు ఆమె పనితీరు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి మాట్లాడుతూ, ఇది తనకు శిక్షణ కాలమని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మార్గదర్శకత్వంలో అనేక అంశాలు నేర్చుకున్నానని తెలిపారు. కలెక్టర్ సలహాలు, సూచనలు, ప్రోత్సాహం తన వృత్తి అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ముఖ్యంగా బాన్సువాడ ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మదు మోహన్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని డాక్టర్ కిరణ్మయి ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, :** నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఏర్గట్లమండల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని,
ఈ ఏడాది మండల వ్యాప్తంగా 158 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 156 మంది ఉత్తీర్ణత సాధించారనీ దీనితో మండల మొత్తం ఉత్తీర్ణత శాతం 98.7% గా నమోదైందని మండల విద్యాశాఖాధికారి (ఎమ్ ఈ ఓ) బి. ఆనంద్ రావు తెలిపారు . ఫలితాల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు తీసిపోని విధంగా ప్రతిభ చూపించారని వీరిలో ప్రథమ స్థానం మహ్మద్ రింషా (జడ్పీహెచ్ఎస్ తడ్పకల్) - 558 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. జె. వైష్ణవి (జెడ్పిహెచ్ఎస్ ఏర్గట్ల) - 541 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారికి దిశానిర్దేశం చేసిన ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని పలువురు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 140వ మే-డే ను జయప్రదం చేయాలి

సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఏర్గట్ల మండల కార్యదర్శి జి కిషన్,




**ప్రజా జ్యోతి, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలో సి పి ఐ ఎమ్ ఎల్ నాయకుడు కార్మికులతో కలిసి మే-డే పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం కార్మికులను ఉద్దేశించి, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (((ప్రజాపంథా) ఏర్గట్ల మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి జి కిషన్, మాట్లాడుతూ, మే ఒకటే తారీఖున, మే-డే కార్మిక దినోత్సవం లో రైతు కూలీలు, గ్రామపంచాయతీ వర్కర్స్, బీడీ కార్మికులు, వివిధ పరిశ్రమలో, పనిచేసే కార్మికులు, కర్షకులు మేధావులు, అందరూ పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు,, ఈ కార్యక్రమంలో, దయాల్ సింగ్, డ్రైవర్ గంగన్న ,లక్ష్మి, రాజమణి , గంగాధర్, రాములు, లక్ష్మయ్య తదితరులు, పాల్గొన్నారు,


## జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో అగ్రస్థానంలో చిన్న మల్లారెడ్డి స్కూల్

-- 555 మార్కులతో మెరిసిన వైష్ణవి

**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఈ పాఠశాలలో చదువుతున్న భవానీపేట్ గ్రామానికి చెందిన వైష్ణవి 600 మార్కులకు 555 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టాప్ ర్యాంక్ సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. సాధారణ కార్మిక కుటుంబానికి చెందిన వైష్ణవి తన పట్టుదల, కృషి, క్రమశిక్షణతో ఈ ఘనత సాధించడం విశేషం. ఆమె తండ్రి సంతోష్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి సావిత్రి బీడీలు చుట్టుతూ పిల్లల చదువుకు తోడ్పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై దృష్టి పెట్టి కష్టపడి చదివిన వైష్ణవి విజయాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ ఎల్లయ్య గారు పాఠశాలను సందర్శించి వైష్ణవిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభలో ఎక్కడా తగ్గరని వైష్ణవి నిరూపించిందని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థి పట్టుదల కలిసివస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా అద్భుత ఫలితాలు సాధించగలవని పేర్కొన్నారు. వైష్ణవి మాట్లాడుతూ తన జీవిత లక్ష్యం ప్రభుత్వ టీచర్‌గా మారి పేద పిల్లలకు మంచి విద్య అందించడం అని తెలిపింది. ఆమె సంకల్పం పట్ల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ విజయంతో చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## జనాభా గణన-2027 స్వీయ గణనను పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 29. (ప్రజాజ్యోతి)** జనాభా గణన-2027లో భాగంగా ప్రారంభమైన "స్వీయ గణన" ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ప్రధాన గణన అధికారి ఆశిష్ సంగ్వాన్ గురువారం ఐడిఓసి కలెక్టరేట్‌లో తన కుటుంబ వివరాలను స్వయంగా పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన-2027 పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని తెలిపారు. మొదటి దశలో భాగంగా స్వీయ గణన 26-04-2026 నుండి 10-05-2026 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాను స్వయంగా వివరాలు నమోదు చేశానని తెలిపారు. ప్రతి పౌరుడు మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ప్త్రజూం://ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ?? వెబ్‌సైట్‌లోకి వెళ్లి సులభంగా స్వీయ గణన పూర్తి చేయవచ్చని తెలిపారు. నమోదు అనంతరం ప్రతి వ్యక్తికి 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) వస్తుందని, దానిని భద్రపరచి ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు అందజేయాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ మే 10వ తేదీలోపు స్వీయ గణన పూర్తి చేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు అందించే సమాచారం పూర్తి గోప్యంగా ఉంచబడుతుందని, భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పనలో ఈ సమాచారం కీలకమని వివరించారు.

## ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక

**న్యూ ఢిల్లీ :** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరిక చేశారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించి దౌత్య మార్గంలో త్వరితగతిన పరిష్కారం లభించకుంటే అమెరికా కఠిన వైఖరిని తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. ట్రంప్ అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకున్న సీన్‌తో పాటు 'నో మోర్ మిస్టర్ నైస్ గై' (ఇకపై మంచివాడిలా ఉండను) నినాదం కలిగిన ఫొటోను తన పోస్ట్‌కు జతపరిచారు. ఇరాన్-అమెరికా చర్చల ప్రక్రియలో వేగం లోపించడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ కలిసికట్టుగా నిర్ణయాలను తీసుకోలేకపోతోందని ఆయన మండిపడ్డారు. అమెరికాతో ఒప్పందాన్ని ఖరారు చేసే సమర్థత ఇరాన్ పాలకుల్లో లేదని విమర్శించారు. అణు నిరాయుధీకరణ ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో కూడా ఇరాన్ పాలకులకు తెలియదని ట్రంప్ ఎద్దేవా చేశారు. ఇరాన్‌ను పాలిస్తున్న వాళ్లు త్వరగా బుద్ధి తెచ్చుకుంటే మంచిదని హితవు పలికారు.అమెరికా ప్రతిపాదనలను వ్యతిరేకిస్తే తీవ్ర పర్యవసానాలుఅమెరికా చేస్తున్న ప్రతిపాదనలను వ్యతిరేకించడాన్ని ఇరాన్ కొనసాగిస్తే తీవ్ర పర్యవసానాలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చేలా ట్రంప్ తాజా హెచ్చరిక ఉందని పరిశీలకులు అంటున్నారు. అణ్వస్త్ర కార్యక్రమంపై గతంలో అమెరికా - ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందం స్థానంలో కొత్త ఒప్పందాన్ని అమల్లోకి తేవాలనే పట్టుదలతో ట్రంప్ ఉన్నారు. పాత ఒప్పందం సమగ్రంగా లేదని, దానివల్ల అంతర్జాతీయ భద్రతకు సరైన హామీ లభించడం లేదని ట్రంప్ గతంలో చాలాసార్లు చెప్పారు. నేరుగా అణ్వస్త్ర కార్యక్రమంపై సంప్రదింపులకు ఇరాన్ సిద్ధమైతే తప్ప, చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లే ప్రసక్తే లేదని ఇటీవలి అమెరికా ప్రెసిడెంట్ తేల్చి చెప్పారు. ఇరాన్ పతనం అంచున ఉండబట్టే, హర్మూజ్ జలసంధిని వీలైనంత త్వరగా తిరిగి తెరవాలని తమపై ఒత్తిడి చేస్తోందని ట్రంప్ తాజాగా వ్యాఖ్యానించారు. ఒకవేళ అణ్వస్త్రాలను పొందడంలో ఇరాన్ విజయవంతమైతే ప్రపంచమంతా దానికి బందీగా మారిపోతుందని ఆయన హెచ్చరించారు.సైన్యం ఉపసంహరణకు, వైమానిక దాడులకు నోఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌తో సైనిక ఘర్షణను సాగదీస్తున్న పర్యవసానంగా అమెరికాపై ప్రాంతీయ, అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో దీర్ఘకాలిక ఆర్థిక ఘర్షణకు అమెరికా ప్రభుత్వం సిద్ధమవుతోందని ఓ అమెరికన్ మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ఈ వ్యూహంలో భాగంగానే ఇరాన్ ఓడరేవుల ముట్టడిని అమెరికా నౌకాదళం కొనసాగిస్తోందని తెలిపింది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు, చమురు ఎగుమతులకు అంతరాయం కలిగించాలనే ప్లాన్‌తో అమెరికా ఉందని పేర్కొంది. ఇరాన్ ఓడరేవుల ముట్టడిని ఇకపైనా కొనసాగించేందుకు ప్రణాళికలను రెడీ చేయాలని తన టీమ్‌ను ట్రంప్ ఆదేశించినట్లు ఆ కథనంలో ప్రస్తావించారు. గల్ఫ్ ప్రాంతం నుంచి అమెరికా సైన్యం ఉపసంహరణకు కానీ, మళ్లీ ఇరాన్‌పై వైమానిక దాడులను ప్రారంభించడానికి కానీ ట్రంప్ మొగ్గు చూపడం లేదని మరొక అమెరికన్ మీడియా సంస్థ కథనాన్ని పబ్లిష్ చేసింది. వాటికి బదులుగా తక్కువ రిస్క్, ఎక్కువ ఎఫెక్ట్‌తో కూడిన ఇరాన్ ఓడరేవుల ముట్టడికే అమెరికా సర్కారు మొగ్గు చూపుతోందని తెలిపింది. ఆర్థికంగా ఇరాన్‌ను బలహీనపర్చి దారికి తెచ్చుకోవాలనే ప్లాన్‌తో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## బంగాల్ రెండో విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదు

**బెంగాల్ :** బంగాల్ రెండో విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఇంకా క్యూలైన్లలో అనేక మంది ఓటర్లు నిల్చున్నారు.ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది. కలకత్తా, హౌడా, హుగ్లీ, ఉత్తర, దక్షిణ 24పరగణా వంటి కీలక జిల్లాల్లోని 142 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఓటింగ్ కోసం 41 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికలసంఘం సిద్ధం చేసింది. ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష నిఘా పెట్టనున్నట్లు ఈసీ తెలిపింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హింస జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఈసీ భద్రత కట్టుదిట్టం చేసింది. మే 4న బంగాల్‌తోపాటు అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు

## హృదయ శ్వాస పునరుద్ధరణపై అవగాహన

**కొడంగల్ :** సిపిఆర్ పై అవగాహన కార్యక్రమంను బుధవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ మేరి కార్డియోపల్మనరీ రిసక్టేషన్ (సి. పి. ఆర్) పై మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా లక్షమందిలో 4,280 మంది సడెన్ కార్డియాక్ అరెస్టుతో మరణిస్తున్నారని, వీటి శాతాన్ని తగ్గించేందుకు సిపిఆర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని లిల్లీ మేరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ మేరి మాట్లాడుతూ హఠాత్తుగా కుప్పకూలటం, అపస్మారక స్థితికి వెళ్లడం, శ్వాస అందకపోవడం, నాడీ కొట్టుకోకపోవడం, ఛాతిలో నొప్పి తదితర లక్షణాలు గుండెపోటుకు దారితీస్తాయని, సడన్ కార్డియాక్ అరెస్టుకు గురైతే రెండు చేతులతో సిపిఆర్ ప్రక్రియ చేపట్టి బతికించవచ్చున్నారు. బలముగా, వేగముగా ఛాతి మధ్యలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఐదు సెంటీమీటర్ల లోతులో మర్దన చేయడాని సిపిఆర్ అంటారన్నారు. ఆకస్మికంగా వచ్చే కార్డియాక్ అరెస్టుతో రాష్ట్రంలో ఏడాదికి 24 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, కార్డియాక్ అనేది సమయము, సందర్భము, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఎవరికైనా సడన్ కార్డియాక్ అరెస్టు వచ్చే ప్రమాదం ఉందని ప్రిన్సిపల్ హెచ్చరించారు. అయితే సకాలంలో సిపిఆర్ చేయటం వల్ల వీరి ప్రాణాలు కాపాడటం సాధ్యమవుతుంది సూచించారు. సడన్ కార్డియాక్ అరెస్టు, హార్ట్ స్ట్రోక్లు పెరుగుతున్నాయని కండ్ల ముందే ప్రాణాలు కోల్పోతున్నారని ప్రిన్సిపల్ గుర్తు చేశారు. అయితే సిపిఆర్ చేయటం వల్ల చనిపోయే వారి సంఖ్యను తగ్గించే అవకాశం ఉందని లిల్లీ మేరి వివరించారు. ప్రస్తుతం కార్డియాక్ అరెస్టు అయిన ప్రతి పదిమందిలో ఒకరు మాత్రమే బ్రతుకుతున్నారని, సిపిఆర్ సకాలంలో చేస్తే కనీసం ఐదుగురిని బ్రతికించుకునే అవకాశం ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్నాయని లిల్లీ మేరి ఉదహరించారు. అనుకోని ప్రమాదాలు, దుర్ఘటన జరిగినప్పుడు మనిషి సైకలాజికల్ షాక్ కి గురవుతాడని, ఈ సమయంలో హృదయస్పందనలో తేడా వస్తుందని, గుండెలయతప్పి ఆగిపోతుందని, అలాంటి సమయంలో మనిషి స్పందించడని, శ్వాస ఆగిపోతుందని, ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శాసన అందించడం వల్ల గుండె, ఊపిరితిత్తులు తిరిగి పెంచేస్తాయని దీన్నే సిపిఆర్ అంటారని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరి తెలిపారు. దీన్ని తెలుగులో హృదయ శ్వాస పునరుద్ధరణ అని అంటారని లిల్లీ మేరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

**హైద్రాబాద్ :** నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ డాక్టర్ శోభా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది మంది యువతకు ఉపాధి మార్గాలు దొరకడం సంతోషకరం.ఈ జాబ్ మేళాలో ఇంజినీరింగ్, గ్రాడ్యుయేషన్, ఫార్మసీ, పారా మెడికల్ వంటి వివిధ రంగాల నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అప్లై చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇక్కడే ఆఫర్ లెటర్లు అందజేయడం జరిగింది. ఉద్యోగాల కోసం ఎక్కడెక్కడో వెతుక్కునే బదులు, ఇటు యువతకు, అటు కంపెనీలకు ఒకే వేదికపై పరిష్కారం లభించింది.నేటి యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు లేదా పబ్లిక్ సెక్టార్ మీదనే ఆధారపడకుండా, తమ ప్రతిభతో స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగ ప్రదాతలుగా మారాలి. మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు 'స్టార్టప్ ఇండియా', 'స్టాండప్ ఇండియా' వంటి పథకాలతో యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'ముద్రా యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అపారమైన అవకాశాలు కల్పించింది.ఉద్యోగాల కోసం వేచి చూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి దేశ యువతను ఎదిగేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. డాక్టర్ శోభా ఫౌండేషన్ వారు ఇటువంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా మరోసారి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి, దానిని అమలు చేసి తీరుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారు.

## 10 పరీక్షలో జిల్లా స్థాయి ర్యాంక్ సాధించిన సాత్విక



**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 29ప్రజా జ్యోతి** 10 ఫలితల్లో జిల్లా స్థాయి ర్యాంక్ సాధించిన గజేల్వర్ సాత్విక కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం మాదాపూర్ హంగార్గ గ్రామానికి చెందిన గజేల్వర్ సాత్విక త్రివేణి విద్యాసంస్థలో చింతల్ లో పదవతరగతి వరకు చదువుకుని, జిల్లా స్థాయి మార్కులు 562/600 సాధిచడం జరిగింది... తల్లితండ్రులు గజేల్వర్ గంగామణి సంతోష్ లు ప్రైవేట్ విద్యాసంస్థలో టీచింగ్ వృత్తి లో ఉండడం వల్ల విద్యార్థినికి విద్యలో చాలామేరకు వారి ప్రోద్బలం తోడై... విద్యార్థిని సాత్విక మంచి మార్కులు సాధించడానికి కృషి జరిగిందని సాత్విక తెలియజేస్తు... నా కృషికి అన్ని రకాలుగా శ్రమించి తొడ్పాటును అందించిన నా గురువులకు, నా తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలియజేయడం జరిగింది.

## మర్కల్ విద్యార్థులు ఆటల్లో అదుర్స్... పది ఫలితాల్లో శభాష్...

పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత
ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు
ఆటల్లో అదుర్స్... ఉత్తీర్ణత లో శభాష్...



**సదాశివనగర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10 పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. పరీక్షలకు హాజరైన 23 మంది విద్యార్థులు అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. పది పరీక్షల్లో పాఠశాల స్థాయిలో 600 మార్కులకు గాను 551 మార్కులు సాధించిన పి.నందిని. మొదటి స్థానం సాధించిన రెండవ స్థానంలో పూజ. అఖిల లు 544 కైవసం చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యకిరణ్ ప్రసాద్. తెలిపారు. ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినులు చదువుతోపాటు ఆటల్లో జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలో అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ అద్భుత విజయంపై ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినులను అభినందించారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సర్పంచ్ ప్రోత్సాహం



**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి శశాంక్ ప్రతిభను గుర్తిస్తూ గ్రామ సర్పంచ్ ధర్మతేజ అభినందనలు తెలిపారు. ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాలలో శశాంక్ 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి ఉమ్మడి మండలంలోనే అత్యధిక మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ, శశాంక్‌కు సుమారు రూ.25 వేల విలువైన మొబైల్ ఫోన్‌ను బహుమతిగా అందజేశారు. విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ, మెరిట్ విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, పోటీ తత్వంతో చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని శశాంక్‌కు అభినందనలు తెలిపారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ మోడల్ స్కూల్ పాఠశాలల ప్రభంజనం

600 లకు 583 మార్కులతో మండల టాపర్ గ ఆకుల సంజన.





**సదాశివనగర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల ఆదర్శ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పరీక్షలకు హాజరైన 94 మంది విద్యార్థులు 94 మంది విద్యార్థులు ఉద్యోగ సాధించారు 100% తదితరులను సాధించగా ఆకుల సంజన.583 మార్కులు ఆకుల నయన శ్రీ 581 సాధించగా రాఘవపురం బాలాజీ.580 మార్కులు సాధించారు.550 పైన మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 26 అలాగే 500 పైన మార్కులు సాధించిన వారు 75 మంది విద్యార్థులు ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. అన్నారు. ఫలితాలు సాధించే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కీర్తన. మరియు సభ్యులు అభినందించారు.

## నాదెండ్ల భాస్కరరావు కు సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**బాన్సువాడ ఆర్ సి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి హైదరాబాద్‌లోని వారి నివాసంలో పోచారం శ్రీనివాసరెడ్డి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన, భాస్కరరావు కుమారుడు, ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలుసుకుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు సేవలను స్మరించుకుంటూ, ప్రజా సేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## నిజామాబాదు నగరంలో తెలంగాణ దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ సహకార సంస్థ ఆధ్వర్యంలో ట్రై సైకిల బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీలి





**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29**
తెలంగాణ దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆవరణలో విద్యార్థులు మరియు దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళు ,, ఆటో, వీల్‌చైర్స్‌తో ,పాటు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో వెనుకబడిన వర్గంగా కాకుండా సమాన హక్కులతో ముందుకు రావాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ధన్ పాల్ సత్యనారాయణ, రాకేష్ రెడ్డి, కూడ చైర్మన్ కేశ వేణు, నగర మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిజామాబాదు నగరంలో తెలంగాణ దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ సహకార సంస్థ ఆధ్వర్యంలో ట్రై సైకిల బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీలి





**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29**
తెలంగాణ దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆవరణలో విద్యార్థులు మరియు దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళు ,, ఆటో, వీల్‌చైర్స్‌తో ,పాటు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో వెనుకబడిన వర్గంగా కాకుండా సమాన హక్కులతో ముందుకు రావాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ధన్ పాల్ సత్యనారాయణ, రాకేష్ రెడ్డి, కూడ చైర్మన్ కేశ వేణు, నగర మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో కమ్మర్ పల్లి మండల విద్యార్థుల జయకేతనం

పలు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత
మండల టాపర్‌గా జె. శాలిని (576 మార్కులు)

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 29:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో కమ్మర్ పల్లి మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి నట్టు మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు . అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా ఉత్తీర్ణత సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల విభాగంలో మీసిమి ఉన్నత పాఠశాలకు చెందిన జె. శాలిని 576 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన ఎం. జయశ్రీ 570 మార్కులతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది.ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్. శాలిని 568 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, కొనసాముందర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జి. అభినయ్ ద్వితీయ స్థానం, కమ్మర్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని జె. శ్రీజ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.
మండలంలోని మెజారిటీ పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయి.ప్రభుత్వ పాఠశాల లైన కమ్మర్ పల్లి, హాసకొత్తూరు, చౌట్ పల్లి, బషీరాబాద్, కోనాపూర్, అమీర్ నగర్ , మరియు కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలలు వంద శాతం ఫలితాలను సాధించాయి. ప్రైవేట్ పాఠశాల లైన శ్రీ విద్యాసాయి, మీసిమి, విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి మొత్తం 341 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 336 మంది ఉత్తీర్ణులయ్యారు (98.5%). ప్రైవేట్ పాఠశాలల నుండి 78 మందికి గాను 77 మంది ఉత్తీర్ణత సాధించారు (98.7%).
?ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు

# పదవ తరగతి 2026 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల విజయభేరి









**సిరికొండ ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 29**
నేడు విడుదల చేసిన పదవ తరగతి 2026 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన కె. శ్రీనిధి (576/600), డి. శ్రీజ (572/600), కె. హర్షిత్ (571/600), ఎ. శ్రీకాంత్ (570/800) లతో పాటు 550కి పైగా 37 మంది విద్యార్థులు,
500 పైగా 80 మంది విద్యార్థులు సాధించడంతో పాటు వందశాతం (89/89) ఉత్తీర్ణత సాధించనైనది. విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదల, లక్ష్యసాధనపై ఉన్న దృఢ నిబద్ధతకు ఈ ఫలితాలు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. ఉపాధ్యాయుల సమర్థ బోధనతో పాటు తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం కలిసి ఈ విజయాన్ని సాధ్యంచేశాయి. గ్రామీణ నేపథ్యంలో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని వికసింపజేయడంలో సత్యశోధక్ పాఠశాల తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకుంది. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## గజ్యా నాయక్ తండా చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు



మాచారెడ్డి ఏప్రిల్ 29.(ప్రజా జ్యోతి) బుధవారం గజ్యా నాయక్ తండాలోని బస్టాండ్ లో గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున చలివేంద్రాన్ని సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో సెక్రెటరీ స్వామి వార్డ్ మెంబర్లు లావణ్య, రామ, ఎజాజ్, స్వామి, బాబా ఖాన్, రమేష్, జి పి సిబ్బంది కారోబార్ సతీష్, మోహన్, రాములు, గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.ం

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆయన ఆరా తీశారు.పనులను కొలతల ప్రకారం చేపట్టాలని, ఉపాధి హామీ కూలీల హాజరు పట్టికను పరిశీలించి,అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్,అధికారులకు సూచించారు.ఎండలు పెరుగుతున్నందున కూలీలు ఉదయం తొందరగా వచ్చి పనులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్‌పల్లి పోలీసు సిబ్బందికి ఘనంగా వీడ్కోలు



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 29:** స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న పలువురు అధికారులు, సిబ్బందికి బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. రక్షక భట నిలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమానికి ఎస్సై జి. అనిల్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సహాయ ఏ ఎస్ ఐ నరేందర్, హెడ్ కానిస్టేబుల్ లు ఇ. వెంకటేశ్వర్లు, ఎండి. అఫ్సర్లతో పాటు కానిస్టేబుల్ లు వసుధ, చైతన్య, సర్జన్ కుమార్, నవీన్ చంద్ర, నందకిశోర్‌లను ఎస్సై అనిల్ రెడ్డి శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.
?అనంతరం అయన మాట్లాడుతూ.. కమ్మర్‌పల్లి పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో బదిలీపై వెళ్తున్న సిబ్బంది సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విధి నిర్వహణలో వారు చూపిన క్రమశిక్షణ, అంకితభావం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొత్త ప్రాంతాల్లో కూడా వారు ప్రజలకుసన్మానం పొందిన సిబ్బంది మాట్లాడుతూ.. ఇక్కడ పని చేయడం తమకు మంచి అనుభూతిని మిగిల్చిందని, తోటి సిబ్బంది మరియు ఉన్నతాధికారుల సహకారం మరువలేనిదని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షక భట నిలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.ం

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’

**సిరికొండ ( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రాంతీయ చెరకు మరియు వరి పరిశోదన స్థానం, రుద్రూర్ మరియు వ్యవసాయ శాఖ సమన్వయం తో గడ్కోల్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు “ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు “ అనే కార్యక్రమం లి గురువారం రోజున లిఉదయం 8.30 గం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి రైతు సోదరులందరు తప్పకుండ హాజరు కాగలరు. ఈ కార్యక్రమంలో తక్కువ యూరియా వినియోగించడం, అవసరమైన మేరకు మాత్రమే పంట పై రసాయన మందుల్ని వాడడం, సమర్థ నీటి వినియోగం, పంట మార్పిడి, మార్కెట్ లో గిరాకి ఉన్న వరి రకాల సాగు, సేంద్రియ వ్యవసాయంవంటి విషయాల పైన చర్చించడం జరుగుతుంది

## కస్తూరిబా పాఠశాల విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాజ్యోతి, ఏర్గట్ల: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో100% ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ఎస్.వో సంధ్య తెలిపారు. మొత్తం 31 మంది విద్యార్థులకు గాను 31 మంది ఉత్తీర్ణత సాధించారని, బి ప్రణతి 537 మార్కులతో ప్రథమ స్థానం, ఎన్ మనోజ్ఞ 532 మార్కులతో ద్వితీయ స్థానం, వి. వైష్ణవి 529 మార్కులతో తృతీయ స్థానాల్లో నిలిచారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు..

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన కేజీబీవి విద్యార్థినీలు



**రుద్రూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.పదో తరగతి పరీక్షలు 43 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల పేర్కొన్నారు. కాగా 43 మంది విద్యార్థినిల్లో 18 మంది విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల టాపర్స్ గా ఎం. శశిక - 555 మార్కులు. జి. భావిక - 551 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. దీంతో విద్యార్థినిల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుని బృందం విద్యార్థినీలను అభినందించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే....



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు సురేందర్ గౌడ్ వివాహ వేడుకలు నిర్వహించగ ఈవివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,అధికారులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఏర్పాటు చేసిన పెళ్లి విందులో పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి విందు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్,డిఎస్పీ శ్రీనివాస్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మురళి మోహన్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సుధాకర్,లక్ష్మణ్ తాగూర్,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి):** వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని నాగిరెడ్డిపేట్ తహాశీల్దార్ బిక్షపతి అన్నారు.బుధవారం మండల కేంద్రంతో పాటు వదలపర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని.ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సందర్భంగా రైతులు వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్ చంద్ర,సీసీలు రమేష్,నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా.



**పిట్లం, ఏప్రిల్ 29: (ప్రజాజ్యోతి)** పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పద్మ, శ్రీనివాస్ దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, జుక్కల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఇమ్రోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గైని విజయ పోచయ్య, ఉప సర్పంచ్ నాగేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మల్లేశం, వార్డు సభ్యులు కొలను పాపిరెడ్డి పటేల్, గైని అంబయ్య, జక్కపురం అంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదలకు సొంత ఇళ్లు కల్పించడం అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గృహప్రవేశం అనంతరం లబ్ధిదారులు పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పది ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విజయకేతనం.

మండల్ టాపర్ గా కార్తీక.



**రెంజల్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ):** పది ఫలితాల్లోరెంజల్ మండలం లోని ఆదర్శ పాఠశాల విజయకేతనం ఎగురావేసి మండల్ టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫెరోజ్ హైదర్,మాట్లాడుతూ పది ఫలితాల్లో మా పాఠశాలకు చెందిన కార్తిక 563 మార్కులతో మండల టాపరుగా నిలవడం ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం పదవ తరగతిలో మొత్తం 86 మంది విద్యార్థులకు గాను 85 మంది విద్యార్థులు ఉత్తిర్ణత సాధించారాని 27మంది విద్యార్థులు 500పై చిలుకు మార్కులు సాధించారని పేర్కొన్నారు.దీంతో విద్యార్థినిల తల్లిదండ్రుల,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తో వంద శాతం ఉత్తీర్ణత ప్రిన్సిపాల్ గంగా శంకర్

**ఎడపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలంలో గల బోధన్ తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యాసంస్థ నుండి పరీక్షలకు హాజరైన మొత్తం 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించామని అన్నారు. పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు టీ. రిషికా 561, ఎస్. బాల్యశ్రీ 559, సి. గగన 555, బి. చందనా 552 మార్కులు సాధించారని ఇతర విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారని తెలిపారు. మొత్తం 77 మందిలో 76 మంది ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులు కాగా, ఒకరు సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఈ విజయంపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే....

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు సురేందర్ గౌడ్ వివాహ వేడుకలు నిర్వహించగ ఈవివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,అధికారులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఏర్పాటు చేసిన పెళ్లి విందులో పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి విందు భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్,డిఎస్పీ శ్రీనివాస్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మురళి మోహన్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సుధాకర్,లక్ష్మణ్ తాగూర్,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి):** వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని నాగిరెడ్డిపేట్ తహాశీల్దార్ బిక్షపతి అన్నారు.బుధవారం మండల కేంద్రంతో పాటు వదలపర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని.ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సందర్భంగా రైతులు వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్ చంద్ర,సీసీలు రమేష్,నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా.

**పిట్లం, ఏప్రిల్ 29: (ప్రజాజ్యోతి)** పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పద్మ, శ్రీనివాస్ దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, జుక్కల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఇమ్రోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గైని విజయ పోచయ్య, ఉప సర్పంచ్ నాగేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మల్లేశం, వార్డు సభ్యులు కొలను పాపిరెడ్డి పటేల్, గైని అంబయ్య, జక్కపురం అంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదలకు సొంత ఇళ్లు కల్పించడం అభినందనీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గృహప్రవేశం అనంతరం లబ్ధిదారులు పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.



## పది ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విజయకేతనం.

మండల్ టాపర్ గా కార్తీక.

**రెంజల్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ):** పది ఫలితాల్లోరెంజల్ మండలం లోని ఆదర్శ పాఠశాల విజయకేతనం ఎగురావేసి మండల్ టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫెరోజ్ హైదర్,మాట్లాడుతూ పది ఫలితాల్లో మా పాఠశాలకు చెందిన కార్తిక 563 మార్కులతో మండల టాపరుగా నిలవడం ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం పదవ తరగతిలో మొత్తం 86 మంది విద్యార్థులకు గాను 85 మంది విద్యార్థులు ఉత్తిర్ణత సాధించారాని 27మంది విద్యార్థులు 500పై చిలుకు మార్కులు సాధించారని పేర్కొన్నారు.దీంతో విద్యార్థినిల తల్లిదండ్రుల,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



## విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తో వంద శాతం ఉత్తీర్ణత ప్రిన్సిపాల్ గంగా శంకర్

**ఎడపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలంలో గల బోధన్ తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యాసంస్థ నుండి పరీక్షలకు హాజరైన మొత్తం 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించామని అన్నారు. పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు టీ. రిషికా 561, ఎస్. బాల్యశ్రీ 559, సి. గగన 555, బి. చందనా 552 మార్కులు సాధించారని ఇతర విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారని తెలిపారు. మొత్తం 77 మందిలో 76 మంది ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులు కాగా, ఒకరు సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఈ విజయంపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాణించిన కేజీబీవి విద్యార్థినీలు.

**రెంజల్ , ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :**

రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.పదో తరగతి పరీక్షలు 48మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100శాతం ఉత్తిర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల పేర్కొన్నారు. కాగా 48మంది విద్యార్థినిల్లో 10 మంది విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల టాపర్స్ గా సౌజన్య 543మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. దీంతో విద్యార్థినిల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుని బృందం విద్యార్థినీలను అభినందించారు.

## మోర్తాడ్ మండలంలో 96 శాతం ఉత్తీర్ణత

**మోర్తాడ్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**మోర్తాడ్ మండలంలో పదవ తరగతి పరీక్షలలో 96% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి తెలిపారు. బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మోర్తాడ్ మండలంలో షట్ పెల్లి సుంకేట్ ఉన్నత పాఠశాలతో పాటు కేజీబీవీ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు 100% ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. మండలంలో పన్నెండు పాఠశాలలో రెండు ప్రయివేట్ పాఠశాలలు వున్నాయని ఇందులో నుండి 404 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 387 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇందులో బాలికలే 206 మంది ఉత్తీర్ణత పొందారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో బీసీ గురుకుల పాఠశాలకు చెందిన గౌతం 568 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా సుంకేట్ కు చెందిన అద్విత 545 మార్కులతో రెండవ స్థానం పొందారు. ప్రయివేట్ పాఠశాలలో నవోదయ పాఠశాల కు చెందిన తంజీల ఆఫీన్ 575, కృష్ణవేణి పాఠశాల కు చెందిన శ్రీ వాస్తవి 568 మార్కులు సాధించారు.

**ప్రయివేట్ కే ప్రథమ స్థానం**

ఇదిలా ఉండగా మండలంలో ప్రథమ స్థానాన్ని ప్రయివేట్ పాఠశాల నవోదయ కైవసం చేసుకుంది. నవోదయ కు చెందిన తంజీల ఆఫీన్ 575, కృష్ణవేణి పాఠశాల కు చెందిన శ్రీ వాస్తవి 568లు మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధించాలి



**మోర్తాడ్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని మోర్తాడ్ మండల తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. గడిచిన వారం రోజులుగా పర్యావరణ పరిరక్షణపై ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిని ఆదర్శనీయంగా తీసుకున్న గౌడ సంఘ సభ్యులు బుధవారం జరిగినటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర లో భాగంగా వారు అన్నప్రసాద వితరణలో ప్లాస్టిక్ ప్లేట్లను వాడకుండా స్టీల్ ప్లేట్లను ఖరీదు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపించారు. గ్రామ ప్రజలందరూ గౌడ సంఘ సభ్యులను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ కోరారు. మనం తీసుకునే ఒక్క నిర్ణయం మన గ్రామ భవిష్యత్తుని మార్చేస్తుందని గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందనే విషయాన్ని గుర్తు చేస్తూ అని సర్పంచ్ అన్నారు

## కిసాన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

ముఖ్య అతిథిగా హాజరైన టీ జీ ఎమ్ డీ సీ చైర్మన్, ముత్యాల సునీల్ కుమార్



**ప్రజా జ్యోతి, బాల్కొండ:** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన లబ్ధి దారులు సింధుల లక్ష్మీ బాయ్, మల్లేష్ కి చెందిన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా టీ జీ ఏం డి సి చైర్మన్ అనిల్, ముత్యాల సునీల్ కుమార్, కి స్వాగతం పలికారు.మరియు వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, డిసిసి డెలిగేట్ తమ్మె కపిల్ కుమార్, డీ సీ సి ఉపాధ్యక్షుడు చాట్ల నరేష్.మ్యాక నరేందర్, చిట్టాపూర్ సర్పంచ్ సట్ల ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనికరం గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి ఆరుట్ల రమేష్ ,మండల ఉపాధ్యక్షులు జక్క రాజలింగం, మరియు సీనియర్ నాయకులు బుపి రెడ్డి, పెనుగొండ హనుమంతు, ఓటర్ కారి ప్రవీణ్, పుట్టపర్తి పురుషోత్తం, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ప్రతిభ



**ప్రజా జ్యోతి, బాల్కొండ :** ఉమ్మడి బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 600 మార్కుల గాను 580 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన సోనాక్షి విద్యార్థిని తను కష్టపడి చదివి ఎందరో విద్యార్థిని, విద్యార్థులకు బాసటగా నిలిచింది. దీనికిగాను స్కూల్ బృందం మరియు స్కూల్ ప్రిన్సిపాల్ విజయకర్తన్, సోనాక్షికి అభినందనలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పిటిసి



**సదాశివనగర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. గాంధారి మండల కేంద్రంలోని మాజీ డిసిసిబి డైరెక్టర్ పెద్దపురి సాయికుమార్. కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భరోసా గాంధారి మండల అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు. గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావు. లింగం. రాజయ్య. వీరేశం. ఆయనతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాణించిన కేజీబీవి విద్యార్థినీలు.

**రెంజల్ , ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.పదో తరగతి పరీక్షలు 48మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100శాతం ఉత్తిర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల పేర్కొన్నారు. కాగా 48మంది విద్యార్థినిల్లో 10 మంది విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల టాపర్స్ గా సౌజన్య 543మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. దీంతో విద్యార్థినిల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుని బృందం విద్యార్థినీలను అభినందించారు.



# రొడ్డ చాందు కుటుంబానికి న్యాయం చేయాలి

**-దళిత నాయకులు కాదేపురం గంగన్న డిమాండ్**

**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 29** కామారెడ్డి జిల్లా నసుర్లాబాద్ మండలంలోని కంశేట్ పల్లి గ్రామానికి చెందిన రొడ్డ చాందు కుటుంబానికి న్యాయం చేయాలని దళిత నాయకులు కాదేపురం గంగన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధితుల తరపున నసుర్లాబాద్ ఎస్ఐ రాఘవేందర్ ను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రొడ్డ చాందును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి నెల రోజులు అవుతున్నా కేసు చేధించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. చాందు మృతికి రెండు రోజులు ముందు అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అయనపై అతడి కుటుంబ సభ్యులపై దాడి చేస్తే పోలీసులు బైండొవర్ పేరుతో కేసును తప్పుదోవ పట్టించారని, నిన్ను చంపేస్తామని బెదిరించినట్లుగానే చంపేసినా పోలీసులు ఇప్పటి వరకు వాహనాన్ని గుర్తించలేదన్నారు. అంతేకాకుండా ఇప్పుడేమైంది ఇంకా ముందు మరింతగా ఉందని మృతుడి కుమార్తెలకు మెసేజ్ పెట్టారంటే వారే చంపినట్లు అని తేల్చి చెప్పినా పోలీసులు మౌనం వహించడంపై అనుమానం వ్యక్తం చేశారు. రెండు రోజులలో బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే కుటుంబ సభ్యులతో పాటు దళిత సంఘాల ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంశేట్ పల్లి గ్రామ సర్పంచ్ సాయాగౌడ్, నాయకులు మారుశెట్టి హన్మాండ్లు, రొడ్డ వెంకటి, కోటగిరి సతీష్, హన్మాండ్లు, మొరేయర్, సమన్, లక్ష్మణ్, లోకేష్, బాబు, నరేందర్, స్వామీ, వెంకట్, రమేష్, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా ప్రభంజనం

**- 97.47% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ముందంజలి**

**191 పాఠశాలల్లో 100% ఫలితాలు: కలెక్టర్ మార్గదర్శకత్వమే కారణం**

**గతేడాది కంటే 2.82% ఉత్తీర్ణత పెరుగుదల**

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 29. (ప్రజాజ్యోతి) మార్చి-2026లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో కామారెడ్డి జిల్లా 97.47% ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచనలు, సలహాలు, నిరంతర మార్గదర్శకత్వంతో జిల్లాలోని 191 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అంకితభావంతో చేసిన కృషి, విద్యార్థుల క్రమశిక్షణ ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2.82% ఉత్తీర్ణత శాతం పెరిగింది.

**జిల్లా స్థాయి టాపర్స్:**

ఎస్.పి.ఆర్ పాఠశాల విద్యార్థులు డి. సుహృత్ 590 మార్కులతో ప్రథమ స్థానం, పి. క్యూరీ 589 మార్కులతో ద్వితీయ స్థానం, బి. శ్రీ మహర్షి 587 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థిని ఎం. సుదీక్ష 587 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

**ప్రభుత్వ పాఠశాలల టాపర్స్:**

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ప్రణవి 582 మార్కులతో ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగంపల్లి విద్యార్థిని ఎం. సౌందర్య 580 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ఎన్. భవాని 578 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఘనత సాధ్యమైంది. 100% ఫలితాలు సాధించిన పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, మెరిట్ విద్యార్థులకు నా అభినందనలు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాల కోసం ఇప్పటినుంచే ప్రణాళికతో ముందుకు వెళ్దాం" అని



పిలుపునిచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి రాజు ను, ఇతర విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు

# పదవ తరగతి 2026 ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన బాల్కొండ మండలం విద్యార్థులు

**ప్రజా జ్యోతి, బాల్కొండ:** పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం చాటి,10వ తరగతి ఫలితాల్లో బాల్కొండ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా మాట్లాడడం జరిగింది జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించారు.బాలికలు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. 100% పాఠశాల ఫలితాలు సాధించిన పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వన్ ఎల్ బి 38/38, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టాపూర్ 15/15,మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల65/65, 100%.తెలంగాణ మైనార్టీ గురుకులపాఠశాల26/26.,తెలంగాణ మోడల్ స్కూల్ బాల్కొండ 74/78 . 94.87కస్తూరిబా బాలికల పాఠశాల 93.87,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ 67/77 87.01% , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ 58.33%

ప్రైవేట్ పాఠశాలల విషయానికొస్తే, కృష్ణవేణి ఉన్నత పాఠశాల84/84 100%. శాంభవి ఉన్నత పాఠశాల18/18 ,100%మదర్ తెరిసా ఉన్నత పాఠశాల 62/63 ,98.41% .

నియో ఇండియా ఉన్నత పాఠశాల 06/07 95.48% ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 531 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు మంది పరీక్షలు రాయగా 507 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు.దీంతో బాల్కొండ మండలంలోని అన్ని పాఠశాలలు 95.48% శాతము సాధించడం జరిగిందన్నారు. ఉత్తీర్ణత చెందిన, ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయుల తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల ఆయన అభినందనలు తెలియజేశారు.





# జనాభా లెక్కల ఎనిమినేటర్లకు సేవ బావ ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మార్వో బాలయ్య

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 29** ఇందల్వాయి మండలంలో జనాభా లెక్కల నివారణకు సంబంధించిన శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్వో బాలయ్య అధ్యక్షతన నిర్వహించుటమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కలు ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన అంశం అని ప్రతి ఎనిమినేటర్ బాధ్యతగా ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని ఆయన సూచించారు. అతను మరింత గా మాట్లాడుతూ సేకరించిన సమాచారం ప్రభుత్వం పథకాలు అమలుకు అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఇందువల్ల ప్రతి ఎనిమినేటర్ నిబంధనలతో సేవాభావంతో తమ విధులు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమం అనంతరం ఎమ్మార్వో బాలయ్య ఎలిమినేటర్లతో సేవ బావ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వారు తమ బాధ్యతలను సమరవంతంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు



# పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**ముప్కాల్ ఏప్రిల్ 29 :** ప్రజా జ్యోతి ముప్కాల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మొత్తం 201 విద్యార్థులు పరీక్షలు వ్రాయగా మొత్తం 201 విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని మండల విద్యాధికారి గంగారం బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్కాల్ విద్యార్థిని సిహెచ్ లాస్య 558 మార్కులతో మండల ప్రధమ స్థానం మరియు ద్వితీయ స్థానం విజ్ఞాన్ పాఠశాల రెంజర్ల విద్యార్థి 554 మార్కుల తో నిలిచారాని తెలిపారు.ద్వితీయ స్థానంలో మరుత్వన్ 549 వచ్చిందని చెప్పారు.





## వికలాంగులకు ఉపాధి హామీలో పనులు కల్పించాలి: సంఘం డిమాండ్

**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద వికలాంగులకు తగిన పనులు కల్పించాలని వికలాంగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన వికలాంగులు పనికి సిద్ధంగా ఉన్నప్పటికీ, వారికి అనుకూలమైన పనులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ, వికలాంగులకు గుట్టలు ఎక్కడం, కందకాలు తవ్వడం వంటి కఠిన పనులు అప్పగించడం అన్యాయమని పేర్కొన్నారు. వారు చేయగలిగిన పనులను ఇవ్వాలని పలుమార్లు కోరినా, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ విషయంపై పై అధికారులు స్పందించి, వికలాంగుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తగిన పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైమద్ హుస్సేన్, గంగారం, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్‌కి సవాల్... గాంధారి పీఎం శ్రీ బడిలో ఎస్ ఎస్ సి ఫలితాల సంచలనం

**552తో సింధుజ టాప్**

**500 పైగా మార్కులతో 11 మంది మెరుపులు**

**గాంధారి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల 2026 ఎస్ఎస్సీ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చింది. మండల విద్యాధికారి శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం, ఎస్. సింధుజ 552 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ఎస్. స్ఫూర్తి 532, సతికె స్నేహ 530 మార్కులతో తదుపరి స్థానాల్లో నిలిచారు. మొత్తం 11 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, పౌష్టికాహారం, రాగిజావా వంటి సదుపాయాలు విద్యార్థుల విజయానికి తోడ్పడ్డాయి. ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక తరగతులు ఫలితాల్లో కీలక పాత్ర పోషించాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీహరి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతోందని, ఈ ఫలితాలు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.



## ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.20 లక్షలు మంజూరు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం

**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని సాంబాపూర్ గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) ద్వారా రూ. 20 లక్షలు మంజూరు కావడంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు భవనం నిర్మాణానికి సంబంధించిన మార్కింగ్ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ భవనం కీలక పాత్ర పోషించనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవనం పూర్తయిన తర్వాత గ్రామపాలన మరింత సులభంగా సాగడమే కాకుండా ప్రజలకు అవసరమైన సేవలు ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఈ రాకేష్, గ్రామ సర్పంచ్ రామ్‌చందర్, సెక్రటరీ గురు, వార్డ్ మెంబర్ సత్యనారాయణ, అజ్మీరా హీరో, కురుమ హనుమాన్లు, బంగారు రవి, కురుమ శేఖర్, గైక్వాడ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల విద్య ప్రభంజనం

**-- ఎంఈఓ ఆనంద్ రావు**







**రామారెడ్డి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గట్టి పోటీతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యను అభ్యసించి రామారెడ్డి మండల విద్యార్థుల విజయకేతనం రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పదవ తరగతి ఫలితాలలో రామారెడ్డి మండల పరిధిలో 411 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 407 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జరిగింది. 99% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. మండలం లో గిద్ద పాఠశాల 565 మార్కులతో ప్రథమ స్థానంలో ఎన్ అభిలాష్, రెండవ స్థానంలో రెడ్డి పేట ఉన్నత పాఠశాల విద్యార్థిని వివేకవర్ధిని 549 మర్కులతోనూ, మూడవ స్థానంలో ఉప్పల్ వై రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి కే. దినాకర్ 548 మార్కులతోను, నాలుగవ స్థానంలో ఉప్పల్వాయి ఉన్నత పాఠశాల విద్యార్థిని 540 మార్కులు సాధించడం జరిగింది. మండలం నందు పదవ తరగతి రిజల్ట్స్ 99%, ప్రభుత్వ పాఠశాల విద్యా విధానం కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యను అందించిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు అదేవిధంగా 10వ తరగతి పరీక్షలు ఘన విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మండల ఎంఈఓ ఆనంద్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణతోనే మెరుగైన ఫలితాలు

**-ప్రిన్సిపాల్ రాంప్రసాద్**

ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ, విద్యార్థుల కఠోర శ్రమ పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించామని . ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడకుండా, జూన్ లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.



# సదాశివనగర్ మండలంలో విద్యా ప్రభంజనం

**ఉత్తీర్ణతతో చరిత్ర సృష్టించిన భూంపల్లి జడ్పీ హైస్కూల్, మండల టాపర్‌గా ఘనత**

**సదాశివనగర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అద్భుత విజయాన్ని నమోదు చేసి 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తూ మండలంలోనే టాప్ ప్రభుత్వ పాఠశాలగా నిలిచి విద్యా రంగంలో చరిత్ర సృష్టించింది. గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా క్రమశిక్షణ, పట్టుదల, ఉపాధ్యాయుల అంకితభావంతో అత్యున్నత ఫలితాలు సాధించగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా, అధిక మార్కులతో రాణించి పాఠశాలకు విశేష కీర్తి తీసుకొచ్చారు. ఈ విజయంతో భూంపల్లి గ్రామం మొత్తం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. ఈ ఫలితాలలో జి. రాజేశ్వరి. 536/600 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచి మండల వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

అలాగే
టి. శ్రీవర్ష -- 519/600
టి. ప్రశాంత్ -- 507/600
ఎం. నితీష్ -- 506/600
యు. సాయి వర్ధన్ -- 505/600
కే. రాహుల్ -- 495/600
జి. హర్షవర్ధన్ -- 491/600
వి. అక్షయ్ -- 491/600
కే. సందీప్ -- 477/600
జె. హర్షిత -- 471/600
జి. రోహిత్ -- 468/600
కే. కౌశిక్ -- 465/600
రామ్ చరణ్ -- 448/600
కే. నరేష్ -- 441/600
జి. రంజిత్ -- 418/600
మార్కులు సాధించి పాఠశాల విజయపతాకాన్ని ఎగరవేశారు.



ఈ సందర్భంగా సదాశివనగర్ ఎంఈఓ యూసఫ్ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను భూంపల్లి పాఠశాల మరోసారి రుజువు చేసిందని పేర్కొన్నారు. విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.
భూంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో చదివి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో శ్రమించడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు.
ఈ విజయంతో ఉత్సాహానికి లోనైన భూంపల్లి గ్రామ ప్రజలు, తమ గ్రామ పాఠశాలను మండలంలో అగ్రస్థానానికి తీసుకెళ్లిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని ఘనంగా అభినందించారు. "మా పిల్లలను 100% ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ప్రతి ఉపాధ్యాయుడు మా గ్రామానికి గర్వకారణం" అంటూ గ్రామ పెద్దలు కొనియాడారు.
భూంపల్లి జడ్పీ హైస్కూల్ సాధించిన ఈ ఘనవిజయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమై, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత పెంచింది.

# జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో అగ్రస్థానంలో చిన్న మల్లారెడ్డి స్కూల్

**555 మార్కులతో మెరిసిన వైష్ణవి**

**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 29: ప్రజా జ్యోతి**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఈ పాఠశాలలో చదువుతున్న భవానీపేట్ గ్రామానికి చెందిన వైష్ణవి 600 మార్కులకు 555 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టాప్ ర్యాంక్ సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. సాధారణ కార్మిక కుటుంబానికి చెందిన వైష్ణవి తన పట్టుదల, కృషి, క్రమశిక్షణతో ఈ ఘనత సాధించడం విశేషం. ఆమె తండ్రి సంతోష్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి సావిత్రి బీడీలు చుట్టుతూ పిల్లల చదువుకు





తోడ్పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై దృష్టి పెట్టి కష్టపడి చదివిన వైష్ణవి విజయాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ ఎల్లయ్య గారు పాఠశాలను సందర్శించి వైష్ణవిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభలో ఎక్కడా తగ్గరని వైష్ణవి నిరూపించిందని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థి పట్టుదల కలిసివస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా అద్భుత ఫలితాలు సాధించగలవని పేర్కొన్నారు. వైష్ణవి మాట్లాడుతూ తన జీవిత లక్ష్యం ప్రభుత్వ టీచర్‌గా మారి పేద పిల్లలకు మంచి విద్య అందించడం అని తెలిపింది. ఆమె సంకల్పం పట్ల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ విజయంతో చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పదవ ఫలితాల్లో 'కెటిఎస్' హవా

**మండలంలో టాప్-3 కైవసం... విద్యార్థుల ప్రతిభకు జేజేలు**

**గాంధారి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలో పదవ తరగతి ఫలితాల్లో కెటిఎస్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో మండల స్థాయిలో తొలి మూడు ర్యాంకులను ఏకంగా తమ ఖాతాలో వేసుకుని సత్తా చాటారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా మండలంలోనూ అగ్రగామిగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారు.కె. రఘుచంద్ర -- 600లో 567 మార్కులు, మండల ప్రథమ స్థానం,డి. రష్మిత -- 600లో 566 మార్కులు, మండల ద్వితీయ స్థానం,డి. ఐశ్వర్య -- 600లో 555 మార్కులు, మండల తృతీయ స్థానం,ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థులు టాప్-3 స్థానాలను దక్కించుకోవడం







విశేషమని విద్యావర్గాలు పేర్కొంటున్నాయి.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణమని పాఠశాల ప్రిన్సిపాల్ పరశురామ్ తెలిపారు. డైరెక్టర్లు హరి, సూరత్ రామ్, విజయ్ విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.విజేతలను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించరు . తల్లిదండ్రులు, స్థానికులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల కోసం భూమి పూజ చేసిన బోధన్ ఎమ్మెల్యే. సుదర్శన్ రెడ్డి






**ప్రజాజ్యోతి బోధన్ ఏప్రిల్. 29..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బేల్లాల్ గ్రామంలోని యంగ్ ఇండియా గురుకుల పాఠశాలకు భూమి పూజ చేసిన భోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అనంతరం షాదీ ముబారక్ చెక్కులను మరియు కళ్యాణ లక్ష్మి చేయడం జరిగింది మూడు కోట్ల 3 50 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అలాగే బోధన్ పట్టణంలో విజయ సాయి హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థికి పదవ తరగతి పరీక్షల్లో 600 ల. మార్కులకు గాను. 587. మార్కులు సాధించి బోధన్ ఎంఎల్ఏ ఆ విద్యార్థిని అభినందించారు. అనంతరం అందాపూర్ పాఠశాల విద్యార్థి కూడా పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడంతో ఆ విద్యార్థిని ఎమ్మెల్యే అభినందించారు. బెల్లాల్ గ్రామానికి. గ్రామానికి మంజూరైన యంగ్ ఇండియా త్వరలో భవన నిర్మాణం పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆయన కోరారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి. బోధ ఎమ్మార్వో విట్టల్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్విన్ ఉందా మూడో మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు డెలికేట్ పిసిసి గంగ శంకర్ వివిధ గ్రామసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు

## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు సకాలంలో రక్తం అందజేత


**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 29. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సౌమ్య (28) కి గాంధీ వైద్యశాల హైదరాబాద్ లో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని కాటేదాన్ చెందిన రాజు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.వేసవికాలం కావడం వలన వివిధ చికిత్సల నిమిత్తమై వచ్చే కావలసిన రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కామారెడ్డి రక్తదాతల సమూహం సిద్ధంగా ఉందని తెలియజేశారు. రక్తదాత రాజు మరియు సహకరించిన ఐవిఎఫ్ మల్లేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు.





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి):** ప్రైవేట్ పాఠశాలే కాదు.. ప్రభుత్వ పాఠశాలలో చదివి ర్యాంకులు సాధించవచ్చు అని నిరూపించారు.నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ముఖ్యంగా పది పరీక్ష ఫలితాల్లో అబ్బాయిలు సత్తా చాటారు.నాగిరెడ్డిపేట్ మండలంలో 8 పాఠశాలలకు గాను నాలుగు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాదించారని,మిగతా నాలుగు పాఠశాలలో 97 శాతం పైగా ఉత్తీర్ణత సాదించారని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. మొత్తం 402 మంది విద్యార్థులుకు గాను 396 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన డ్డి తెలిపారు.ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆదర్శ పాఠశాలకు చెందిన రంగి శ్రీదీప్ 600 మార్కులకు గాను 574 సాధించి మండల టాపర్ గా నిలిచారు.రెండవ స్థానంలో ఆదర్శ పాఠశాలకు చెందిన హర్షిత్ కుమార్ 600 మార్కులకు గాను 565 సాధించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడంతో మండల విద్యాధికారితో పాటు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాం ప్రసాద్,అధ్యాపకులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

## పదవ తరగతి 2026 ఫలితాలలో జడ్పీహెచ్ఎస్ నల్లవెల్లి లో విజయభేరి







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 29** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విజయభేరి మోగింది. నేడు విడుదల చేసిన పదవ తరగతి 2026 ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. నల్లవెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బి విష్ణు. 553/600. మండల్ టాపర్గా నిలిచి విజయ మేరీ మోగించారు. రెండవ స్థానంలో ఎం దీక్షిత. 549/600. అరుగుల హేమంత్ కుమార్. 549/600. థర్డ్ ప్లేస్. ఎండి అక్బర్. 546/600. విద్యార్థులు, 494 మండల్ విద్యార్థులు కాగా. 492 మంది విద్యార్థులు సాధించడంతో పాటు వందశాతం ఉత్తీర్ణత సాధించనైనది. విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదల, లక్ష్యసాధనపై ఉన్న దృఢ నిబద్ధతకు ఈ ఫలితాలు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. ఉపాధ్యాయుల సమర్థ బోధనతో పాటు తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం కలిసి ఈ విజయాన్ని సాధ్యంచేశాయి. గ్రామీణ నేపథ్యంలో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని వికసింపజేయడంలో నల్లవెల్లి జెడ్ పి హెచ్ ఎస్ తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకుంది. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## లిటిల్ ఫ్లవర్ విద్యార్థిని మండల టాపర్.

నవీపేట్ : పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని లిటిల్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలో మొదటి మూడు ర్యాంకులు సొంతం చేసుకున్నారు. జష్త్ర. హరిణి 576 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలువగా వీ. సహస్ర 572 మార్కులతో మండలంలో రెండవ ర్యాంకు, సాయి రిషిత 561 మార్కులతో మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి అశోక్, కరెస్పాండంట్ హన్మాండ్లు అభినందించారు.

జష్త్ర. హరిణి
576
మీుఅఘ్రీ ుశీజూజూవతీ
జీుశ్రీుశ్రీజూబతీ.
కలెక్టర్ కావాలని ఆశయం.
ఎం. సహస్ర
572
చీూఎశూజు
కలెక్టర్ కావాలని ఆశయం.





# నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుపై ప్రతిష్టమైన చర్యలు.




**ఆదిలాబాద్ :** స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది అందరితో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టి, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎండాకాలం నేపథ్యంలో చెరువులు, వాగులు, నదుల వద్ద ఈతకు వెళ్లే యువతకు భద్రతా సూచనలు విస్తృతంగా చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లోతు తెలియని ప్రదేశాల్లో ఈతకు దిగకూడదని, మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించేలా ప్రజలకు చైతన్యం కల్పించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుల విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని, రైతులను మోసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలకు సంబంధించి సమగ్ర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కారాలు చూపేలా సిబ్బందికి శిక్షణ అందించారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది పనితీరు మెరుగుపడేలా ఎస్హెచ్ఓలు పర్యవేక్షణ పెంచాలని, ప్రతి ఒక్కరికీ సమాన విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రాత్రి సమయాల్లో గస్తీ మరింత బలోపేతం చేసి, అసాంఘిక కార్యకలాపాలు, గ్యాంబ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను, నేరాలను, ఆర్థిక నేరాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో సిసిటిఎన్ఎస్, సిడిఓ, డయల్-100, బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్, రికార్డులు పెండింగ్స్ లేకుండా సమయానుకూలంగా నవీకరించాలన్నారు. నేరస్తుల ఫింగర్ ప్రింట్లను సేకరించి ఆన్లైన్‌లో నమోదు చేయడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసిటివి కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సెక్షన్ ఇన్‌చార్జిల విధులు సక్రమంగా అమలవుతున్నాయో లేదో సీఐ స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనపు ఎస్పీలు (పరిపాలన) పి. మౌనిక , బి. సురేందర్ రావు ఓఎస్డీ, ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే , శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్ మరియు సిఐలు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఎన్ఐబి, ఐటి కోర్, పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత

**హనుమకొండ :** పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 5731 ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించి కార్పొరేటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సత్తా చాటారు. ఆరు పాఠశాలల్లో ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించలేదు ఈ ఆరు పాఠశాలలు కూడా ప్రైవేట్ స్కూల్స్ కావడం అనేది గమనా ర్వం . దీన్నిబట్టి ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ కన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగు అని 100% నిరూపించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ములుగు జిల్లా 99. 30% రాష్ట్రంలోనే టాప్ లో నిలువగా హైదరాబాద్ జిల్లా 89.23% అట్టడుగు స్థానంలో ఉన్నది. హనుమకొండ జిల్లా ప్రభుత్వ మర్కాజి హైస్కూల్లో 154 మంది పరీక్ష వ్రాయగా 151 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. హనుమకొండ జిల్లా మర్కాజి హై స్కూల్ జిల్లాలోనే ఫస్ట్ ర్యాంకు సాధించి స్కూలు పేరును గత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసిపోయి బోధన క్రమశిక్షణ తో జిల్లాకే పేరు తెచ్చి పెట్టారు. ఈ ఫలితాలతోనైనా జిల్లా నడిబొడ్డున ఉన్నప్పటికీ అత్యధిక విద్యార్థులు ఈ స్కూల్లోనే ఉన్నప్పటికీ వసతులలేమి చాలా తీవ్రంగా ఉంటున్నది పలుమార్లు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉన్నది జిల్లాకే టాపర్గా వచ్చిన ఈ స్కూలుకు ఈ 2026 ,27 సంవత్సరంలోనైనా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రానికే వన్నె తెచ్చే విధంగా విద్యార్థులు ర్యాంకులు తెచ్చుకుంటామని చెప్పారు. మర్కాజి హై స్కూల్ టాపర్ గా కె సిరి చందన 579 మార్కులు సాధించగా పి శివాని 532 శ్రద్ధ 528 మార్కులు సాధించినారు. 14 మందికి 500 కు పైగా మార్కులు వచ్చాయి. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి.వి.రామారావు అందరి సహకారంతో జిల్లాలోనే టాపర్గా రాగలిగామని రాబోయే రోజులలో కూడా అందరీ సహకారం తో ముందుకు పోతామని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. వరంగల్ జిల్లా క్రిష్ణ కాలనీ హైస్కూల్లో 105 మంది పరీక్ష రాయగా 99 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు 500కు పైగా మార్కులు 25 మంది విద్యార్థులు సాధించినారు .589 మార్కులు సాధించి వరంగల్ జిల్లా టాపర్ గా నిలిచింది. 94.28 పర్సెంటేజ్ ఫలితాలు సాధించినారు. మట్టెవాడ హైస్కూల్లో 84. 6% ఉత్తీర్ణత సాధించారు. 26 మంది పరీక్షరాయగా 22 మంది ఉత్తీర్ణులైనారు . జి నాగ వైష్ణవి 517 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలిచింది. సోమిడి ప్రభుత్వ పాఠశాలలో 19 మంది పరీక్ష వ్రాయగా 18 మంది ఉత్తీర్ణులైనారు. శాయంపేట ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 46 మంది పరీక్ష వ్రాయగా 42 మంది ఉత్తీర్ణులైనారు. తెలుగు హిందీ సైన్స్ సోషల్ లో 100% మార్కులు సాధించారు. 544,507,505 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారు. గిర్మాజిపేట హైస్కూల్లో 25 మంది విద్యార్థులలో 450 నుండి 500 మార్కులు రాగా, పదిమంది విద్యార్థులకు 400 నుండి 450 మార్కులు సాధించారు. వడ్డేపల్లి హైస్కూల్లో 30 మంది పరీక్ష వ్రాయగా 29 మంది ఉత్తీర్ణులైనారు. స్కూల్ టాపర్ గా 575 ,559,535 మార్కులతో ముగ్గురు విద్యార్థులు సాధించారు. పెట్రోల్ పంప్ హైస్కూల్లో 27 మంది పరీక్ష వ్రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు .తెలుగు, హిందీలలో 100% మార్కులు రాగా మాథ్స్ ,సైన్స్ లో 96 శాతం,ఇంగ్లీషులో 92 శాతం, సోషల్ లో 100% మార్కులు 24 మంది విద్యార్థులు సాధించినారు.




# సిద్దిపేట పోలీస్ విభాగంలో క్రమశిక్షణే ప్రధానం





**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమంపని ప్రదేశాల్లో వేధింపులను ఏమాత్రం సహించంమహిళా హక్కులు, చట్టాలపై అవగాహన.సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో జెండర్ సెన్సిటైజేషన్ లింగ వివక్షత-వగాహన అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో 'షీ టీమ్స్'ఆధ్వర్యంలో మహిళల భద్రత, రక్షణపై రూపొందించిన పలు అవగాహన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ.సమాజంలో మరియు పని ప్రదేశాల్లో లింగ సమానత్వం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా హాజరైన న్యాయవాది రియాజుద్దీన్ మాట్లాడుతూ. పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు, మహిళా హక్కులు పై సమగ్ర అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ. పోలీస్ విభాగం అత్యంత క్రమశిక్షణతో కూడిన విభాగం. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను పాటించాలి. పని ప్రదేశాల్లో మహిళా సిబ్బంది పట్ల వేధింపులను ఏమాత్రం సహించబోమని,ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తోటి సిబ్బందితో మాట్లాడేటప్పుడు ఎంతో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలి. విధి నిర్వహణలో ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేయకూడదు. బాధితులు ఎవరైనా తమ సమస్యను చెప్పుకోవడానికి ముందుగా పోలీస్ స్టేషన్‌కే వస్తారు. కాబట్టి ప్రజలతో మరియు తోటి సిబ్బందితో ఎలా ప్రవర్తించాలో ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి. పోలీస్ ఫోర్స్ అంతా ఒకే కుటుంబంలా, ఐక్యతతో పనిచేయాలి. మనం ధరించే యూనిఫాం పట్ల విధేయతతో ఉంటూ, గౌరవప్రదంగా బాధ్యతలు నిర్వర్తించాలి. చివరగా, స్టేషన్‌కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులతో సానుభూతితో,గౌరవంగా మాట్లాడాలని మరియు వృత్తిపరమైన విలువలను కాపాడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎవరూ కూడా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, జూదం వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు. అనంతరం సీపీ రష్మీ పెరుమాళ్ పోలీస్ సిబ్బందితో నేరుగా ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, వ్యక్తిగత ఇబ్బందుల గురించి ఆరా తీశారు. సిబ్బంది సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇస్తూనే, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో రాజీ పడకూడదని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే నిస్సంకోచంగా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి



**ఆదిలాబాద్ :** బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా – చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇలాంటి అనర్థాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, కేసుల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్.డా.జైసింగ్ రాథోడ్, డా. సాధన,ప్రిన్సిపల్ లలిత, ఇతర అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో చలివేంద్రం ప్రారంభం

**నిర్మల్-భైంసా :** వేసవి వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం సేవా కార్యక్రమాల్లో అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి,కౌన్సిలర్లు,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ :** ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.




**నిర్మల్ :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళాలో అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చునని అన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆకస్మితంగా తనిఖీ చేసిన అదనపు జిల్లా కలెక్టర్

**మెదక్ :** పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం రోజున నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు. అనంతరం ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ‘అనకాపల్లి’లో సంగీత ఉగ్రరూపం


## గూస్ బంప్స్ తెప్పిస్తున్న అమ్మోరు దిగినాది సాంగ్

నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా ఫేమ్ యాక్టర్ విక్రమ్ సాహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం ‘అనకాపల్లి’ ఇంటెన్స్ పల్లెటూరి యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతున్నట్టు ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. విక్రమ్ సాహిదేవ్ తన సరికొత్త లుక్, పవర్‌ఫుల్ యాక్టింగ్‌తో ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ వేసవి కానుకగా సినిమాను విడుదల చేయనున్నారు ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఈ మూవీ నుంచి అమ్మోరు దిగినాది సాంగ్‌ను విడుదల చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాటలో సీనియర్ నటి సంగీత ఉగ్రరూపం చూడొచ్చు. అగ్రెసివ్‌గా మంగ్లీ వాయిస్‌తో సాగుతున్న ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలువనుందని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఓ జాతరను చూస్తున్నామా..? అన్నట్టుగా సాగుతున్న ఈ పాట మ్యూజిక్ లవర్స్‌కు కనెక్ట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీలో త్రినాధరావు నక్కిన, ఇంద్రజ అబ్బర్, మహబూబ్‌నగర్ భాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందినీ రాయ్, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నక్కిన నరేటివ్స్, భవ్య శ్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై త్రినాథరావు నక్కిన, నాయుడు కాంద్రేగుల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు త్రినాథరావు నక్కిన స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించగా.. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నాడు. డావ్‌జాండ్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నాడు.



## అది నా పెద్ద తప్పు. ఆ సమయంలో నా మైండ్ పని చేయలేదు.. ఫరియా అబ్దుల్లా ఎమోషనల్

బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్న హనుమాన్ సినిమా చిన్న సినిమాగా మొదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి కొత్త రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో నటీనటులందరికీ మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ బ్లాక్‌బస్టర్ అవకాశాన్ని తానే మిస్ చేసుకున్నానని నటి ఫరియా అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తాజాగా తన కొత్త సినిమా గాయపడ్డ సింహం (మే 1 విడుదల) ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫరియా, తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది. ‘జాతిరత్నాలు’ తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన సమయంలో కథల ఎంపికపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ‘హనుమాన్’ వంటి మంచి ప్రాజెక్ట్‌ను కోల్పోయానని ఆమె తెలిపింది. ఆ సమయంలో స్క్రిప్ట్‌లను ఎలా అంచనా వేయాలో తెలియదు. మంచి కథను గుర్తించడంలో తప్పు చేశాను. నిజం చెప్పాలంటే అప్పుడు ఆలోచించకుండా ‘నో’ చెప్పాను. ఇప్పుడు సినిమా రిజల్ట్ చూసాక చాలా బాధగా ఉంది అంటూ ఫరియా తన మనసులోని మాటను బయటపెట్టింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జాలను ఎక్కడ కలిసినా ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటానని కూడా తెలిపింది. ఆ సమయంలో నిజంగా నాకు బ్రెయిన్ లేదు. బుద్ధిలేక నో చెప్పాను.. నిజానికి నాకు కథను ఎలా జడ్జ్ చేయాలో తెలియదు. ఇకపై కెరియర్లో కథలు ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేస్తానని తెలిపింది.కథలు ఇక ఫరియా వదులుకున్న ఆ పాత్రను చివరకు అమృత అయ్యర్ దక్కించుకోగా, ఆ సినిమాతో ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఇండస్ట్రీలో ఒకరు వదులుకున్న అవకాశం మరొకరికి వరంగా మారుతుందనే విషయాన్ని ఈ ఉదాహరణ మరోసారి రుజువు చేసింది. ప్రస్తుతం ఫరియా తన ఆశలన్నీ ‘గాయపడ్డ సింహం’ సినిమాపైనే పెట్టుకుంది.



## యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఎపిక్.. టీజర్ రిలీజ్

బేబీ మూవీ జోడీ మరోసారి బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా తెరకెక్కుతోన్న మూవీ ఎపిక్– ఫస్ట్ సెమిస్టర్. ఈ సినిమాకు 90ం ఏ మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. కాలేజీ డేస్, కెరీర్ నేపథ్యంలో ఈ మూవీ కథ ఉండనున్నట్లు టీజర్‌లో అర్థమవుతోంది. ఈ చిత్రంలో శివాజీ కీలక పాత్రలో కనిపించనున్నారు. కాగా.. ఈ సినిమాకు హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతమందిస్తున్నారు.




## అల్లు అర్జున్ రాకా.. అప్పుడే క్యూ కడుతున్నారా?

పుష్ప తర్వాత అల్లు అర్జున్ రేంజ్ పూర్తిగా మారిపోయింది. ఆయన మార్కెట్ కేవలం దక్షిణాదిలోనే కాదు..నార్త్‌లోనూ ఫుల్ క్రేజ్ ఉంది. పుష్ప–2 రిలీజ్ టైమ్‌లో బీహార్‌లో గ్రాండ్‌గా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. పుష్ప 2 నార్త్‌లో కేవలం హిందీలోనే రూ. 812 కోట్లు వసూలు చేసి రికార్డ్ సృష్టించింది. దీంతో బన్నీకి ఉత్తారాదిలోనూ భారీస్థాయిలో మార్కెట్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం తెరకెక్కుతోన్న రాకా మూవీపై నార్త్ ఆడియన్స్‌లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అట్లీ డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా కోసం డిస్ట్రిబ్యూటర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా హక్కుల కోసం బిహార్‌లో తీవ్రమైన పోటీ ఉందని ఓ నివేదికలో వెల్లడైంది. ఆ రాష్ట్రంలో ఈ సినిమా హక్కుల కోసం ఇప్పటికే ‘రాకా’ చిత్ర నిర్మాతలను సంప్రదించారని తెలిపింది.

ఈ మూవీ రైట్స్ కోసం భారీ ధర చెల్లించేందుకు డిస్ట్రిబ్యూటర్స్ రెడీగా ఉన్నారట. ఇదంతా చూస్తుంటే బిహార్‌లో బన్నీకి ఎంత క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. కాగా.. పుష్ప 2: ది రూల్ మూవీ బీహార్‌తో పాటు ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్‌లోనూ కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇప్పుడు రాకా సినిమాకు సైతం ఇలాంటి స్పందనే వస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మూవీ రైట్స్ కోసం భారీ పోటీ నెలకొంది. కాగా.. ఈ చిత్రంలో దీపికా పదుకొణె హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా టైటిల్‌తో ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ మూవీని తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967